Literacy for a Billion

Movie: Ramayyan
Year:

Song: Parasanula Sambaram
Lyricist:

పురజనుల సంబరం
అంబరము తాకుటకు
శ్రీరామా పట్టాభిషేకమే
హేతువని
తొలిసారి మందరకు
తెలిసి వచ్చింది
వెంటనే ఆమెలో
ఈర్ష్య హెచ్చింది
పగగొన్న త్రాచులా
పరుగు పరుగున వెళ్లి
కైకేయి చె లోన
షముగక్కింది
అతి నిర్మలంబయిన
ఆ తల్లి మనసును
అల్లకల్లోలమ్ము
చేసి వేపింది
రాముడే రాజ్యానికధినాయకుండయిన
తక్షణమే నువు సీత
దాసివవుతావంది
ఒక్కగానొక్కడవు
యువ నేత నీ బిడ్డ
రామ బంటుగా
మారితీర వలెనంది
తన్నుమాలిన నీతి
తగదు తగదంది
సవతి పుత్రుని పట్ల
జాలెందుకంది
అనగా అనగా
రాగమతిశయించిన రీతి
నగ నగ చెడు
హితము అగునేమో
మొదట దుర్భరముగా
తాను భా ంచిన
ప్రతిమాట కైకకిపుడు
ఆనువుగా తోచింది
జాగుచేసిన శుభము
జారిపోననుకొంది
మదిలోన బుసకొట్టు
మార్పునకు గుర్తుగా
ఒక్క నిముషంలోనే
వలువలొక్కటి దక్క
వన్నెలను చిన్నెలను
ఒలిచివేసింది

Disclaimer: PlanetRead does not own these lyrics and is not using them for any commercial purpose. For over 20 years, PlanetRead has been subtitling Bollywood songs for mass literacy. These lyrics are being offered as part of PlanetRead's literacy development initiative.

PlanetRead is a tax-exempt, not-for-profit: 501(c) (3) in the United States and 80(G) in India.